# జాంజిబర్ రాష్ట్రపతి భారత్ అధికారిక పర్యటన

జనవరి 30, 2014

భారత ఉపరాష్ట్రపతి శ్రీ హమీద్ అన్సారీ ఆహ్వానము పై, జాంజిబర్ రాష్ట్రపతి గౌ. డా. అలీ మహమ్మద్ షేన్ ఫిబ్రవరి 1-9, 2014 ల మధ్య భారత్ లో అధికారిక పర్యటన చేయనున్నారు. వారితో పాటు సీనియర్ మంత్రులు మరియు అధికారులతో కూడిన బృందము వస్తున్నది. ఫిబ్రవరి 3 న ముఖ్యమైన అధికారిక వ్యవహారములు ఢిల్లీలో జరుపుతారు, అదే రోజు డెలిగేషన్ లెవెల్ చర్చలు కూడా జరుగుతాయి. గౌ. డా. అలీ మహమ్మద్ షేన్ ఢిల్లీలో గౌరవనీయులైన రాష్ట్రపతి ని మరియు కాబినెట్ మంత్రులను కూడా కలుస్తారు.

భారత్ లోని ఐటెక్ ప్రోగ్రాం లో శిక్షణ పొందిన అనంతరము కొందరు జాంజిబర్ పల్లె యువతులు సౌర శక్తి ని ఉపయోగించి జాంజిబరు పల్లెలలో దాదాపు 100 ఇళ్లకు విద్యుశ్చక్తిని అమర్చటము ను చూసి ముగ్ధుడైన గౌ. డా. షేన్, అలాంటి శిక్షణ సౌకర్యములు జాంజిబర్ లో ఏర్పరచటానికి, తన బృందముతో బెర్ఫూట్ కాలేజీ, తిలోనియా ను సందర్శించనున్నారు.

ఈ పర్యటనలో, జాంజిబర్ రాష్ట్రపతి బిజినెస్ మరియు ఇండస్ట్రి లీడర్లను ఇంకా తాంజానియా నాగరికులను కలవటానికి హైదరాబాద్, బెంగళూరు మరియు ముంబై వెళ్లనున్నారు.

భారత్ జాంజిబర్ ల మధ్య, శతాబ్దముల క్రితం నుంచి జాంజిబర్ ద్వీపముల లో వున్న భారత సంతతి తో కూడుకున్న, చారిత్రాత్మక సంబంధాలు వున్నవి. దాదాపు దశాబ్దము క్రితం పూర్వ రాష్ట్రపతి పర్యటన తరువాత జరగనున్న ఈ జాంజిబర్ రాష్ట్రపతి పర్యటన, యునైటెడ్ రిపబ్లిక్

ఆఫ్ తాంజానియా తో భారత్ కు వున్న గట్టి ద్వైపాక్షిక సంబంధాలకు అనుగుణముగా భారత్ మరియు జాంజిబర్ ల మధ్య అభివృద్ధి భాగస్వామ్యమును మరింత గట్టి పరుస్తుందని వుహిస్తున్నారు.

న్యూ ఢిల్లీ

జనవరి 30, 2014